
సాక్షి ఒడిశా
సోమవారం । 1 । ఏప్రిల్ । 2024



శ్రీ మందిరం ఆదాయం లెక్కింపు

నగదు	రూ.6,42,833
బంగారం	21 గ్రాముల 100 మిల్లీ గ్రాములు
వెండి	23 గ్రాముల 250 మిల్లీ గ్రాములు


– భువనేశ్వర్/పూరీ



నలుగురు నిందితులు అరెస్టు

ఇళ్లలో దొంగతనాలు చేసేందుకు సిద్ధమవుతున్న నలుగురు నిందితులను బెంగునియపడ పోలీసులు అరెస్టు చేసిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది.

- 8లో.



న్యూస్‌రీల్

నాటు తుపాకీ స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితుడు

పర్లాకిమిడి: గజపతి జిల్లా గుసాని సమితి గురండి పోలీసుస్టేషన్ పరిధిలోని కైటాడ గ్రామం వద్ద పోలీసులు శనివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఏఎస్‌ఐ సుశాంత దొళాయి బృందంతో సుజనా మండల్ (48)ను అనుమానంతో సోదాలు చేయగా, అతని వద్ద నాటు తుపాకీ లభించింది. తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకుని ఆయనను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

గ్యాస్ ట్యాంకర్ బోల్తా



బోల్తాపడిన గ్యాస్ ట్యాంకర్

బరంపురం: భువనేశ్వర్ నుంచి గంజాం జిల్లాలోని కళ్లికోట్ వెళ్తున్న భారీ ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్ 59వ జాతీయ రహదారి బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. బోల్తాపడిన గ్యాస్ ట్యాంకర్ లీక్ అవుతుండడంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, కళ్లికోట్ పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని జాగ్రత్తలు తీసుకున్నారు. దీనిలో భాగంగా తొలుత విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చుట్టుపక్కల ఇళ్లలో నివసించే ప్రజలను ఖాళీ చేయించారు. జాతీయ రహదారిలో వచ్చిపోయే వాహనాలను నిలిపివేశారు.

నారాయణ్ సింగ్‌దేవ్‌కు నివాళి



నారాయణ్ సింగ్‌దేవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

భువనేశ్వర్: మహారాజా సర్ రాజేంద్ర నారాయణ్ సింగ్ దేవ్ 112వ జయంతి పురస్కరించుకుని ఆదివారం రాజధాని నగరంతో పాటు పశ్చిమ ఒడిశాలోని బొలంగిరు తదితర పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఒడియా భాష, సాహిత్య, సంస్కృతి విభాగం ఆధ్వర్యంలో నగరంలో శ్రద్ధాంజలి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజేంద్ర నారాయణ్ సింగ్ దేవ్ జాతీయ స్థాయి రాజకీయ నాయకుడు. 1947 భారత స్వాతంత్ర్యానికి ముందు రాష్ట్రంలో పాట్నా రాచరిక రాష్ట్రానికి చివరి పాలకుడుగా చరిత్రలో నిలిచారు. ఆయన 1967 నుంచి 1971 వరకు రాష్ట్ర ఆరో ముఖ్యమంత్రిగా కొనసాగారు. 1950 నుంచి 1962 వరకు గణతంత్ర పరిషత్ రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా, స్వతంత్ర పార్టీ 1962లో గణతంత్ర పరిషత్‌లో విలీనం అయిన తర్వాత ఒడిశా రాష్ట్ర విభాగానికి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 1912 మార్చి 31న జన్మించి తన 62వ ఏట కనుమూశారు.

ఐదు క్వింటాళ్ల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి బస్తాలు

మల్కన్‌గిరి: జిల్లాలోని కలిమెల సమితి నుంచి ఆంధ్రాకు అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు ఐఐసీ చంద్రకాంత్ తండికు సమాచారం వచ్చింది. దీంతో శనివారం రాత్రి కలిమెల – మోటు ప్రధాన రహదారిలో వాహన తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఒక పికప్ వ్యాన్‌ను తనిఖీ చేయగా 17 బస్తాల్లో గంజాయి పట్టుబడింది. అయితే పోలీసులను చూసి వాహనాన్ని వదిలి డ్రైవర్ పరారయ్యాడు. వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని, నిందితుడి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన గంజాయిని తూకం వేయగా 5 క్వింటాళ్లు ఉన్నట్లు తెలిపారు.

గ్లామర్ గెలిపిస్తుందా..?

2024 సార్వత్రిక సమరం

- మరోసారి బరిలో సినీ తారలు
- ప్రజాసేవకు అవకాశం కోసం ఎదురుచూపులు
- ఇప్పటివరకు కలిసిరాని రాజకీయ రంగం

భువనేశ్వర్: రాష్ట్రంలో సినీ తారలకు ప్రత్యక్ష రాజకీయాలు పెద్దగా కలిసి రాలేదు. ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సినీ తారల భవితవ్యం తాడో పేడో తేల్చే పరిస్థితులు పొంచి ఉన్నాయి. ఇప్పటివరకు అధికార బిజూ జనతా దళ్ సినీ నటుడు అంశుమాన మహంతిని కేంద్రాపడా లోక్‌సభ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపింది. భారతీయ జనతా పార్టీ మొత్తం 21 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. వీరిలో ఏ ఒక్క సినీ తార లేరు. కాంగ్రెసు ఇంతవరకు అభ్యర్థుల జాబితా ప్రకటించకుండా నిరీక్షిస్తుంది. ఈ లెక్కన శాసన సభ ఎన్నికల్లో సినీ తారల్ని బరిలోకి దింపే అవకాశంపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

రెండుసార్లు ఎంపీగా సిధాంత్ మహాపాత్రో

2009 నుంచి 2019 వరకు వరుసగా రెండుసార్లు బరంపురం నుంచి బీజేడీ అభ్యర్థిగా సిధాంత్ మహాపాత్రో లోక్‌సభకు ఎన్నికయ్యారు. తదుపరి బీజేపీలో చేరారు. ఇదే తరహాలో అరిందం రాయ్ పార్టీ ఫిరాయించి బీజేపీలో చేరారు. ఇటీవల బీజేడీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన అనుభవ్ మహంతి, ఆకాష్ దాస్ నాయక్ బీజేపీలో చేరే యోచనతో నిరీక్షిస్తున్నారు. ఎన్నికల్లో పోటీకి టిక్కెట్టు లభించే అవకాశాల్ని ఒడ్డున ఉండి బేరీజు వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో, నటులు అనుభవ్ మహంతి, పింకీ ప్రధాన్ మరియు పప్పు పమ్‌పం ఎన్నికల్లో పోటీ చేశారు. వీరిలో అనుభవ్ మహంతి ఒక్కరే కేంద్రాపడా లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేడీ టిక్కెట్‌పై గెలిపొందారు. ఆయన బీజేపీ అభ్యర్థి బైజయంత్ జై పండాపై విజయం సాధించారు. పార్టీ వ్యవహారాల్లో పక్కన పెట్టి నిర్లక్ష్య పరిచినట్లు ఆరోపించి ఈ నియోజకవర్గం సిట్టింగ్ ఎంపీ, సినీ నటుడు అనుభవ్ మహంతి బిజూ జనతా దళ్‌కు గుడ్ బై పలికారు. బీజేడీ నుంచి పోటీచేసి బరంపురం లోక్‌సభ నియోజకవర్గంలో రాజకీయ ప్రముఖుడు చంద్ర శేఖర్ సాహును ఓడించిన మరొక ఓలీవుడ్ నటుడు సిధాంత్ మహాపాత్రో కథ కూడా ఇదే. అతను వరుసగా రెండుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన తర్వాత 2009 నుండి 2019 వరకు పార్లమెంటులో బరంపురంకు ప్రాతినిధ్యం వహించాడు. చంద్రశేఖర్ సాహు కాంగ్రెస్‌ను విడిచిపెట్టి బీజేడీలో చేరిన తర్వాత అధికార పార్టీ 2019లో సిట్టింగ్ సిధాంత్‌కు టికెట్ నిరాకరించి వలస అభ్యర్థి చంద్రశేఖర సాహుకు పట్టం గట్టింది. పార్టీపై విధేయతతో ఐదేళ్ల పూర్తి కాలం నిరీక్షణ తర్వాత కూడా బీజేడీ తన పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో రాజీనామాతో దూరం అయ్యారు. ఇటీవల బీజేపీలో చేరారు. అయితే ఇంతవరకు ఆయనకు టిక్కెట్టు లభించే అవకాశం ఖరారు కాలేదు.

దూకుడు తారలకు అవకాశం



అనుభవ్ మహంతి



ఆకాష్ దాస్ నాయక్



సిధాంత్ మహాపాత్రో

అధికార బిజూ జనతా దళ్ నుంచి చలన చిత్ర రంగం కళాకారులు, సిట్టింగ్, మాజీ సభ్యులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరిలో కేంద్రాపడా లోక్‌సభ సిట్టింగ్ సభ్యుడు అనుభవ్ మహంతి ఒకరు. మాజీ శాసనసభ సభ్యులు ఆకాష్ దాస్ నాయక్, మాజీ ఎంపీలు సిధాంత్ మహాపాత్రో, అరిందమ్ రాయ్ ఓలీవుడ్ నటులుగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగిడి స్వల్ప నిడివితో అవకాశాలు కోల్పోయారు. ఈసారి జరగనున్న ఎన్నికల్లో అవకాశం కూడగట్టుకునేందుకు పార్టీ ఫిరాయించి బీజేపీలో ఇటీవల చేరారు. అయితే బీజేపీ పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాని వెల్లడించింది. ఈ జాబితాలో వీరికి స్థానం దక్కలేదు. శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఆ జాబితాలో అవకాశం దక్కించుకునే ప్రయత్నంలో తలమునకలై ఉన్నారు.

నిర్ణయాత్మక పాత్ర

గత ఎన్నికల మాదిరిగానే, రాష్ట్ర రాజకీయాల్లో ఓలీవుడ్ నటీనటుల భవిష్యత్తుపై రాబోయే ఎన్నికలు పెద్ద నిర్ణయాత్మక పాత్రను కలిగి ఉంటాయి. 2000 సంవత్సరం నుంచి ప్రముఖ నాయకుడు ప్రశాంత్ నందా తప్ప మరే ఇతర నటుడు అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలలో బీజేడీ మినహా ఇతర రాజకీయ పార్టీల నుంచి గెలిపొందలేదు. ప్రశాంత్ నందా 2000లో బీజేపీ టికెట్‌పై గెలిచి, 2009లో ఎన్సీపీ అభ్యర్థిగా గెలిచారు. ప్రముఖ నటుడు బిజయ్ మహంతి భువనేశ్వర్ మరియు అపరాజిత మహంతి కటక్ నుంచి 2014 లో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీ చేశారు. అయితే వీరిరువురు ఓడిపోయారు. అపరాజిత మహంతి మరోసారి 2019లో బీజేపీ టిక్కెట్‌పై భువనేశ్వర్ ఉత్తర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయింది. గత ఎన్నికల్లో బిజూ జనతా దళ్ అభ్యర్థులుగా అనుభవ్ మహంతి, ఆకాష్ దాస్ నాయక్, సిధాంత్ మహాపాత్రో బీజేడీ అభ్యర్థులుగా గెలిపొందారు. ఈ ముగ్గురు ఈసారి జరగనున్న ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంది. టిక్కెట్లు దక్కుతాయో లేదో చూడాల్సి ఉంది. టిక్కెట్టు చేజిక్కించుకుని పోటీలో ఒకవేళ ఎన్నికైతే ప్రశాంత్ నందా తర్వాత బీజేడీయేతర పార్టీ నుంచి ఎన్నికల్లో గెలిపొందిన తొలి నటులు వీరే అవుతారు. అదే జరిగితే వీరు ముగ్గురు ఓలీవుడ్‌కి కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తారు. ఎవరూ గెలవకపోతే, చాలా ఏళ్ల తర్వాత లోక్‌సభ మరియు అసెంబ్లీ రెండింటిలోనూ ఓలీవుడ్ ప్రాతినిధ్యం లేకుండా పోతుంది. ఎలాగైనా ఈసారి ఎన్నికల్లో ఓలీవుడ్ నటులు కొత్త రికార్డు సృష్టించబోతున్నారు.

జయపురం టిక్కెట్టు ఎవరికో..!

- బీజేడీలో నాయకుల విశ్వ ప్రయత్నాలు



మాజీ మంత్రి రబినారాయణ నందో



డా.ఇందిర నందో



ఈశ్వర చంద్ర పాణిగ్రాహి



బిందు రాణి మిశ్ర

జయపురం: అవిభక్త కొరాపుట్ జిల్లాలో ఏకైక జనరల్ స్థానం జయపురం టిక్కెట్టు కోసం అధికార బీజేడీ పార్టీ నాయకులు పైరవీలు జరుపుతున్నారు. కొరాపుట్ జిల్లాలోని 5 శాసనసభ స్థానాల్లో కొరాపుట్, కోట్‌పాడ్ స్థానాలకు బీజేడీ అభ్యర్థులను ప్రకటించినా, జయపురం, లక్ష్మీపూర్, పొట్టంగి స్థానాలకు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదు. ముఖ్యంగా జయపురం నియోజకవర్గంలో ఎవరికి టిక్కట్టు ఇస్తారనే దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అందుకు కారణం గత రెండు ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తారాప్రసాద్ బాహిణీపతిని ఎదుర్కొనే నేత ఎవరా అని ఎదురు చూస్తున్నారు. అయితే అతడిని ఎదుర్కొనే అభ్యర్థి కోసం బీజేడీ అధిష్టానం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించిన మాజీ మంత్రి రబినారాయణ నందో టిక్కెట్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ గత రెండు ఎన్నికల్లో ఆయన బాహిణీపతి చేతిలో ఓటమి చెందారు. అందువలన రబి నందోకు టిక్కెట్టు లభిస్తుందా లేదా అన్నది చర్చనీయాంశమైంది.

రబినందోపై విముఖత..?

రబినందోకు టిక్కెట్టుపై సీఎం నవీన్ పట్నాయక్ విముఖత ప్రదర్శిస్తున్నట్లు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఇటువంటి అభిప్రాయాలే 2019 ఎన్నికల సమయంలో వినిపించాయని, అయినా రబి నారాయణ నందోకు అప్పట్లో అధిష్టానం టిక్కెట్టు ఇచ్చిందని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అందువలన ఈసారి కూడా ఆయనకు టిక్కెట్టు లభించే అవకాశం లేకపోలేదని కొంతమంది అభిప్రాయం. అయితే ఒకవేళ పార్టీ టిక్కెట్టు తనకు లభించకపోయినా తన సతీమణికి వచ్చేటట్లు రబి నందో పావులు కదుపుతున్నట్లు సమాచారం. కొరాపుట్ కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షురాలిగా గతంలో పదవి నిర్వహించిన డాక్టర్ ఇందిరా నందో గత పదేళ్లుగా పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అందువలన తనకు టిక్కెట్టు రాకపోయినా తన భార్యకు రాగలదని రబి నందో ఆశాభావంతో ఉన్నారు. అలాగే ఈసారి జయపురం బీజేడీ టిక్కెట్టు కోసం కొరాపుట్ కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు ఈశ్వర చంద్ర పాణిగ్రాహి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే విధంగా గత మూడు ఎన్నికల నుంచి పార్టీ టిక్కెట్టు కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్న సీనియర్ మహిళా నాయకురాలు బిందు రాణి మిశ్ర కూడా మరోసారి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆమె జిల్లా పరిషత్ సభ్యురాలుగా ఉండేవారు. పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటూ రాష్ట్రస్థాయి నాయికత్వంతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. బీజేడీ టిక్కెట్టుపై ఆశావాహుల్లో రాధా బినోద్ సామంతరాయ్ పేరుకూడా వినిపిస్తున్నది. అయితే వీరిలో బీజేడీ పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్టు ఇస్తుందో వేచి చూడాలి.

‘విపక్షాలను అణిచి వేస్తున్నారు’



మాట్లాడుతున్న శశిభూషణ పాత్రో తదితరులు

జయపురం: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీజేడీ ప్రభుత్వాలు అధికార, అర్థ బలాలతో విపక్షాలను అణిచివేస్తున్నాయని కొరాపుట్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ భవనంలో డీసీసీ అధ్యక్షుడు శశిభూషణ పాత్రో విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే 5వ అతిపెద్ద ప్రాంతీయ పార్టీ అయిన బీజేడీ రూ.1,019.5 కోట్ల విరాళాలు వసూలు చేసి ఎన్నికలకు సమాయత్తమవుతోందని ఆరోపించారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ఈడీ, సీబీఐలను వ్యాపారులపై ప్రయోగించి గత 6 ఏళ్లలో రూ.8,252 కోట్ల విరాళాలు వసూలు చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను కేంద్ర ప్రభుత్వం సీజ్ చేయించి, రానున్న ఎన్నికలపై కుట్రలు చేస్తోందని ఆరోపించారు. అందువలన ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు దుర్గా శంకర సాహు, జిల్లా ఉపాధ్యక్షుడు బినోద్ మహాపాత్రో, సీనియర్ నాయకుడు మదన మోహన్ నాయిక్, జిల్లా మీడియ కో–ఆర్డినేటర్ సుశాంత పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బాహిణీపతి రాజీనామా..?

- వదంతులు ఖండించిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యే తారాప్రసాద్ బాహిణీపతి

జయపురం: జయపురం కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్ బాహిణీపతి పార్టీకి రాజీనామా చేసి బీజేడీలో చేరుతారనే వదంతులు జోరుగా వినిపిస్తున్నాయి. బాహిణీపతికి బరంపురం లోక్‌సభ స్థానం కానీ జయపురం శాసన సభ స్థానం ఇస్తామని బీజేడీ అధిష్టానం ఆఫర్ చేసిందని వదంతులు వినిపిస్తున్నాయి. అందుకే బీజేడీ జయపురం స్థానానికి ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదని తెలుస్తోంది. అయితే ఈ వదంతులను ఎమ్మెల్యే బాహిణీపతి తీవ్రంగా ఖండించారు. ప్రచారంలో ఎటువంటి నిజం లేదని, తాను కాంగ్రెస్‌ను వీడిపోవడం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లినవారికి స్థిరత్వం లేదని వాఖ్యానించారు. తారాప్రసాద్ బాహిణీపతి తన రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్‌తోనే ప్రారంభించారు. ఆయన రెండు దఫాలు అనగా 2000, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్టుపై కొరాపుట్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే అంతవరకు జనరల్ స్థానం అయిన కొరాపుట్ నియోజకవర్గాన్ని ఎస్సీలకు కేటాయించడంతో ఆయన జయపురం స్థానానికి వచ్చారు. అయితే 2009 ఎన్నికల్లో జయపురం అభ్యర్థిగా ఆయనకు కాంగ్రెస్ టిక్కెట్టు ఇవ్వకపోవడంతో బీజేపీ అక్కున చేర్చుకొని టిక్కెట్టు ఇచ్చింది. మొదటిసారిగా జయపురంలో పోటీ చేసిన ఆయన ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. ఆయన కేవలం 9,316 ఓట్లతో ఓడినా, తనను కాదన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కేవలం 9,398 ఓట్లు మాత్రమే రావడంతో ఆయన సత్తా ఏమిటో వ్యతిరేకులకు తెలిసింది. అయితే 2014 ఎన్నికల నాటికి బాహిణీపతి తన సొంత గూటికి చేరారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి బీజేడీ అభ్యర్థిపై 8,367 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. 2019లో కూడా జయపురం నుంచి మరోసారి విజయం సాధించారు. కాగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించకపోవడంతో బాహిణీపతి బీజేడీలో చేరుతారన్న వదంతులు ఊపందుకున్నాయి.

బీజేపీలోకి ఆకాష్ దాస్ నాయక్



బీజేపీ నాయకులతో ఆకాష్ దాస్ నాయ

భువనేశ్వర్: రాష్ట్రంలో ఎన్నికలకు ముందు అధికార బీజేడీ నుంచి వైదొలిగిన నటుడు ఆకాష్ దాస్ నాయక్ ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్, సీనియర్ నాయకుడు సమీర్ మహంతి, ఇతర ప్రముఖుల సమక్షంలో కొర్రై మాజీ ఎమ్మెల్యే ఆకాష్ దాస్ నాయక్ కాషాయ కండువా ధరించారు. ఆయన 2014లో బిజూ జనతా దళ్ టిక్కెట్‌పై రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మో కాలేజ్ కార్యక్రమం చైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. బిజూ జనతా దళ్‌లో ఆత్మగౌరవాన్ని కోల్పోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని వివరించారు.

స్వతంత్ర అభ్యర్థిగా విభీషణ్ మాఝి..!



విభీషణ్ మాఝి

రాయగడ: ప్రతిష్టాత్మకంగా మారిన రాయగడ శాసనసభ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే విభీషణ్ మాఝి స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ నియోజకవర్గం నుంచి ఆయన పోటీచేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధికారి బీజేడీ పార్టీ ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఎస్‌డీసీ చైర్మన్ అనసూయా మాఝికి టిక్కెట్టు ఖరారు చేయడంతో, ఒక వర్గం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెను ఎలాగైనా ఓడించేందుకు ఒక వర్గం పావులు కదుపుతూ విభీషణ్ మాఝిని స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే ఇక్కడ చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, కార్యకర్తల అసంతృప్తి జ్వాలలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇప్పటికే బీజేడీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు నెక్కంటి రాజధానికి వెళ్లారు. దీంతో నియోజకవర్గంలో ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

శ్రీజగన్నాథుని పాదసేవ నేడు

భువనేశ్వర్: పూరీ శ్రీమందిరం రత్న వేదికపై కొలువుదీరిన దేవతా త్రయం పాదసేవ సోమవారం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాధారణ భక్తులకు సర్వ దర్శనం తాత్కాలికంగా నిలిపివేస్తారు. సుమారు 4 గంటలపాటు ఈ సేవ నిరవధికంగా కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం ద్వితీయ భోగ మండప సేవ అనంతరం దీనిని ప్రారంభిస్తారు. ఈక్రమంలో పాదసేవ ప్రత్యేక పూజలు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతాయని శ్రీ జగన్నాథ ఆలయ అధికార వర్గం (ఎస్‌జేటీఏ) ఆదివారం తెలిపింది. ఈ సమయంలో శ్రీమందిరం లోపల స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించరని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సేవని ఖొస్పా పొడా లగ్గిగా వ్యవహరిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ఈ సేవని నిర్వహించడం విశేషం. చైత్ర కృష్ణ సప్తమి పురస్కరించుకుని సోమవారం పాదసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సేవలో తెల్లని వస్త్రాలతో దేవతామూర్తుల శ్రీపాయర్ల (పవిత్ర పాదాలు) అలంకరిస్తారు.

తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



ఉత్సాహంగా మెహందీ పోటీల్లో పాల్గొన్న మహిళలు



ప్రసంగిస్తున్న కొండబాబు

రాయగడ: పట్టణంలో ఈ ఏడాది కూడా ఉగాది ఉత్సవాలు అంబరాన్ని అంటనున్నాయి. స్థానిక ఉత్కళ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో కొల్లిగుడ ప్రాంతంలో ఏప్రిల్ 9, 10వ తేదీల్లో జరగనున్న ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ప్రాంగణంలో ఆదివారం మహిళల మధ్య మెహందీ పోటీలు ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేడీ సీనియర్ నాయకుడు ఎల్ల కొండబాబు హాజరై ప్రసంగించారు. ప్రతీ ఏడాది ఉగాది ఉత్సవాలను అందరం కలిసి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది కూడా ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు, చిన్నారులను ఉత్సాహపరిచే విధంగా సమాఖ్య వివిధ పోటీలను నిర్వహిస్తుందన్నారు. మెహందీ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందించాల్సిన విషయమన్నారు. తెలుగు సంస్కృతీ, సాంప్రదాయాలను పరిరక్షించుకోవడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. అనంతరం చిన్నారుల మధ్య ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు జరిగాయి.

క్లుప్తంగా

ఏప్రిల్ 8 నుంచి ఉదయం పూట కోర్టులు

భువనేశ్వర్: రాష్ట్రంలో వడగాడ్పుల పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా కోర్టు పని వేళలను ఉదయం పూటకు మార్చారు. ఏప్రిల్ 8 నుంచి కోర్టు లావాదేవీలు ఉదయం పూట నిర్వహిస్తారు. ఈ మేరకు ఒరిస్సా హైకోర్టు రాష్ట్రంలోని జిల్లా మరియు సెషన్స్ జడ్జిలకు లేఖలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా, సబార్డినేట్ కోర్టులు ఉదయం పూట ఒక్క విడత మాత్రమే పని చేస్తాయి. వేసవి సెలవుల ముగింపు వరకు ఈ ఏర్పాటు కొనసాగుతుందని ఒరిస్సా హైకోర్టు రిజిస్ట్రార్ (ఇన్‌చార్జి) అఖిల్ కుమార్ పశ్చిమకబాట్ జారీ చేసిన లేఖలో పేర్కొన్నారు. తాజా నిర్ణయం ప్రకారం నిత్యం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కోర్టుల పని వేళలుగా ప్రకటించారు. ఈ మధ్యలో ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు అర గంట విరామం ఉంటుంది. అయితే బరంపురం, ఛత్రపురం, భువనేశ్వర్, కొరాపుట్ సదర్, పూరీ సదర్ కోర్టులకు ఈ ఉత్తర్వులు వర్తించవని ప్రకటనలో పేర్కొన్నారు.

పోక్సో కేసు నమోదు

టెక్కలి రూరల్: తన కుమార్తెను ఓ వ్యక్తి వేధిస్తున్నాడని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టెక్కలి సీఐ పి.పైడయ్య ఆదివారం పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భగవాన్ పురం గ్రామానికి బాలిక టెక్కలి డిగ్రీ కాలేజీ మైదానానికి వచ్చి వెళ్తుండగా టెక్కలికి చెందిన ఇద్దరు యువకులు వేధిస్తుండేవారు. దీనిపై బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ పైడయ్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

టెక్కలి రూరల్: మండలంలోని కె.కొత్తూరు గ్రామానికి చెందిన గుంటూరు కుమారస్వామి అనే వ్యక్తి ఆదివారం ఉదయం కత్తితో తన పీక కోసుకుని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. కుమారస్వామికి కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగోలేదు. ఇటీవల వైద్యుడిని సంప్రదించగా పచ్చ కామెర్లు సోకిందని, మద్యం తాగకూడదని సూచించారు. అయినా ఆయన మద్యం తాగడంతో భార్య మందలించారు. దీంతో ఆయన మనస్తాపానికి గురై ఇంటిలో ఉన్న కత్తితో పీక కోసుకున్నాడు. వెంటనే అతడిని టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి శ్రీకాకుళం రిమ్స్‌కు పంపించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వ్యక్తి టెక్కలిలో వస్త్ర వ్యాపారం చేస్తుంటారు.

ఓం నమో ఆదిత్యాయ



సూర్యనమస్కారాలు చేయించుకుంటున్న భక్తులు

అరసవల్లి:

ఆదిత్య క్షేత్రంలో ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. మహిళలు ఇంద్రపుష్కరిణి రావిచెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి దీపారాధన చేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఆలయ ఈఓ ఎస్.చంద్రశేఖర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో భక్తులకు దాహార్తి తీర్చేలా మంచినీళ్ల ప్యాకెట్లను క్యూలైన్ల వద్దనే పంపిణీ చేశారు. వత్సవలస రాజమ్మ తల్లి జాతర సందర్భంగా కూడా భక్తులు ఆదిత్యున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఒక్కరోజు వివిధ దర్శనాల టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ. 2,33,900, విరాళాలు, ఆర్జిత సేవల ద్వారా రూ.66,199, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.1.95 లక్షల వరకు ఆదాయం లభించినట్లుగా ఆలయ ఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

గరుగుబిల్లి: మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా మందిరంలో ఆదివారం సుదర్శన హోమం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, కాకడహారతి, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంనకు చెందిన యజ్ఞకర్త ఎస్‌వీఎల్ఎన్ శర్మయాజీ సహకారంతో అర్చకులు నర్తె నరసింహాచార్యులు ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్సై చిన్నంనాయుడు

జియ్యమ్మవలస: మండలంలోని పరజపాడు గ్రామానికి చెందిన గెంబలి ఈశ్వరరావు అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తుండగా చినమేరంగి ప్రతాప్‌నగర్ కాలనీ వద్ద ఆదివారం సాయంత్రం పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిన్నంనాయుడు తెలిపారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

రాయగడ:

ఒడిశా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సాయిప్రియ నగర్‌లో సాయిప్రియ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ఆదివారం నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఒడిశా వరపుత్రుడు మధుసూదన్ దాస్ చేసిన సేవలు అన్న అంశంపై నిర్వహించిన పోటీల్లో శుభం దెవురి ప్రథమ బహుమతి, ప్రత్యుష రవుత్ ద్వితీయ బహుమతి, దీప్తీ మయి సాహు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు ట్రస్ట్ అధ్యక్షుడు దయానిధి ఖడంగ, మీనాకుమారి రొథొ, న్యాయవాది స్వప్న కుమారి రొథొ తదితరులు బహుమతులను అందజేశారు.



విద్యార్థులతో ట్రస్ట్ సభ్యులు

నిఘా నేత్రానికి దొరికిపోయారు



మాట్లాడుతున్న డీఎస్పీ శృతి, వెనుక నిందితులు

- శ్రీకాకుళంలో బంగారం దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు
- వృద్ధురాలిని మంచానికి కట్టేసి బంగారం దోచుకెళ్లిన దుండగులు
- సాంకేతిక సాయంతో ఇద్దరు దొంగలను పట్టుకున్న పోలీసులు
- 25 తులాల బంగారం రికవరీ

శ్రీకాకుళం క్రైమ్ :

ఐదు నెలల కిందట పథక రచన చేశారు. నెల రోజుల పాటు రెక్కీ చేశారు. అదను చూసి వృద్ధురాలి ఇంటిలోకి జొరబడి ఆమెను కట్టేసి పాతిక తులాల బంగారం దోచుకున్నారు. జిల్లా కేంద్రంలో కలకలం రేపిన ఈ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. మార్చి 2న జరిగిన ఈ ఘటనలో నిందితులైన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని భద్రాచలం గ్రామానికి చెందిన చల్లా జంపన్న, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పొద్దుటూరి సాంబశివరావులను పోలీసులు అరెస్టు చేసి బంగారాన్ని రికవరీ చేశారు. శ్రీకాకుళం డీఎస్పీ యర్రగుంట శృతి ఆదివారం కేసు వివరాలు వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల మేరకు..

బెట్టింగులతో అప్పులు..

జంపన్న, సాంబశివరావు ఇద్దరికీ క్రికెట్ బెట్టింగ్, పేకాట అలవాటు ఉంది. ఈ అలవాటే వీరిద్దరినీ కలిపింది. మొదట్లో డబ్బులు వచ్చినా క్రమేపీ ఈ వ్యసనం వల్ల ఇద్దరూ అప్పుల్లో కూరుకుపోయారు. శ్రీకాకుళం అరసవల్లి సూర్యనారాయణస్వామిని దర్శించుకుంటే మీ కష్టాలు తీరుతాయని ఓ జ్యోతిష్యుడు చెప్పడంతో ఆరు నెలల కిందట జిల్లాకు వచ్చారు. స్వామిని దర్శించుకుని తిరిగి వెళ్లిపోతుండగా.. బొంతావారి వీధికి చెందిన బమిడిపాటి జగదాంబ ఒంటి నిండా బంగారు నగలతో వీరి కంటికి కనిపించింది. దీంతో ఆ బంగారాన్ని దోచుకునేందుకు వీరిద్దరూ ప్లాన్ వేశారు. మెల్లిగా మాటా మాటా కలిపి కుటుంబ విషయాలు తెలుసుకుని లగేజీ మోసేందుకు సాయపడినట్లుగా నటించి వెంబడించారు. ఆమె కుటుంబం, ఇల్లు, దినచర్య అన్ని వివరాలను తెలుసుకున్నారు.

రెక్కీ చేశారిలా..

బంగారం దోచుకునేందుకు నెల రోజులు రెక్కీ చేశారు. దొంగతనం కనిపించకుండా ఉండేందుకు ఫిబ్రవరి 13 రాత్రి బాధితురాలి పక్కింటిలో ఉన్న సీసీ పుటేజీకి పెయింటింగ్ వేయడం, మళ్లీ ఫిబ్రవరి 27 రాత్రి నల్లరంగు పెయింటింగ్ వేయడం పోలీసులు పుటేజీలో చూశారు. చివరికి మార్చి 2 ఉదయం 11:15 గంటలకు వారు అనుకున్నది సాధించారు. శివ కోవెల పూజారి పెళ్లి కార్డు ఇచ్చారంటూ లోపలికి వెళ్లి చోరీకి పాల్పడ్డారు.

సీసీ పుటేజీలే పట్టించాయి..

బాధితురాలు పోలీసులకు చెప్పిన కోణంలో ఒకటో పట్టణ సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ గణేష్ దర్యాప్తు ప్రారంభించి సీసీ పుటేజీలన్నీ పరిశీలించారు. బాధితురాలి ఇంటినుంచి 50 మీటర్ల దూరంలో ఉన్న రెవెన్యూ మంత్రి పీఏ ఇంటి సమీప సందులో ఉన్న ఆయుర్వేద, అల్లోపతి షాపులకున్న సీసీ కెమెరాల్లో నిందితులు మాస్కులు తీసేయడంతో స్పష్టంగా కనిపించారు. అక్కడి నుంచి పందుంపుళ్ల కూడలి వద్ద సీసీ కెమెరాలో ఆటో ఎక్కి మున్సిపల్ కార్యాలయం దిగి మార్కెట్‌లో తిరిగి మసీదుకు చేరి అక్కడ నుంచి రిమ్స్‌కు వెళ్లినట్లు నిక్షిప్తమైంది. రిమ్స్ నుంచి మళ్లీ శ్రీకూర్మం వెళ్లి సాయంత్రం ఆమదాలవలస రైల్వేస్టేషన్‌కు చేరి రైలులో పరారైనట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతికత సాయంతో ఇద్దరి చిరునామాలను తెలుసుకున్నారు.



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు బిస్కెట్లు, కత్తి

దొంగిలించిన సొత్తును ఏం చేశారంటే..

దొంగిలించిన బంగారాన్ని వారి గ్రామాల్లో ముత్తూట్ ఫైనాన్స్‌లో తనఖా పెట్టి డబ్బులు తెచ్చుకున్నారు. నగలు వేరే వారి దగ్గర కరిగించేసి రెండు దిమ్మలుగా అచ్చు పోయించి తలో ఒకటి తీసుకుని బయట అమ్మేందుకు ప్రయత్నించారు. వృద్ధురాలి పరిస్థితి తెలుసుకునేందుకు వారు ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చారు. ఉమారుద్రకోటేశ్వరస్వామి ఆలయం వద్ద పార్క్‌లో నిందితులు ఉన్నారన్న సమాచారంతో సీఐ, ఎస్ఐలు తమ బృందంతో మాటువేసి పట్టుకుని అదుపులో తీసుకున్నారు. జంపన్న నుంచి 150 గ్రాములు, సాంబశివరావు నుంచి 141 గ్రాముల బంగారు ముద్దలను, వృద్ధురాలిని బెదిరించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శృతి సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ గణేష్‌లు చాకచక్యంగా కేసును ఛేదించారని అభినందించడమే కాక సహకరించిన పీసీలు ఎస్ రవికుమార్, పి.సూరిబాబు, సిహెచ్ హరీష్‌కుమార్, డి.తులసిలకు రివార్డులు అందించారు.

కూటమిని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న కృష్ణచైతన్య

పోలాకి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని వ్యతిరేకిస్తూ ఆయా పార్టీలకు చెందిన దాదాపు 200 మంది యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. నరసన్నపేట పట్టణం, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది యువకులు ఆదివారం మబగాంలోని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరి మద్దతు తెలిపిన వారికి కృష్ణచైతన్య కృతజ్ఞతలు తెలిపారు. న్యాయబద్ధమైన ఏ అవసరాన్ని తీర్చటానికైనా తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. ఇప్పుడు గర్వంగా వైఎస్సార్‌సీపీ జెండా ఒక్కటే పట్టుకుని తిరుగుతామని పార్టీలో చేరిన యువకులు అన్నారు.

సారా తయారీ స్థావరాలపై పోలీసుల దాడులు

మెళియాపుట్టి: మండలంలోని రింపి, మూలరింపి గిరిజన గ్రామాల్లో ఆదివారం పాతపట్నం సీఐ నల్లిసాయి ఆధ్వర్యంలో పాతపట్నం, మెళియాపుట్టి పోలీసులు సారా తయారీ స్థావరాలపై సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం చేశారు. 50 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఒక నిందుతుడిని పట్టుకున్నట్లు తెలిపారు. సారాతయారీ చేసిన సామగ్రి సైతం స్వాధీనం చేసుకున్నారు.

1400 లీటర్ల సారా ఊటలు ధ్వంసం

మండలంలోని సవర ముకుందాపురం గ్రామంలోని కొండ ప్రాంతంలో టెక్కలి, పలాస ఎస్ఈబీ పోలీసులు సమష్టిగా దాడులు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ దాడుల్లో 1400 లీటర్ల పులిసిన బెల్లపు ఊటలు ధ్వంసం చేసి, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి వినియోగించిన ప్లాస్టిక్ డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో టెక్కలి ఎస్ఈబీ సీఐ రాజశేఖర నాయుడు, పలాస డీటీఎఫ్ సీఐ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా రన్నింగ్ ట్రాక్ పనులు

శ్రీకాకుళం జిల్లాకే తలమానికంగా నిలిచిన స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంలో రన్నింగ్ ట్రాక్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ పనులు ఇప్పటికే మొదలుకాగా.. దాదాపు తుది దశకు చేరుకుంది. 8 లైన్లతో కూడిన 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా అధికారులు పనులు చేపట్టారు. అలాగే 100 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఇందులో భాగంగానే ప్రత్యేకంగా సిద్ధం చేస్తున్నారు. చిప్స్, ఇసుక, మట్టి మూడు లేయర్లతో ట్రాక్‌ను వేస్తున్నారు. ఇప్పటికే మూడు లేయర్లను జేసీబీ, రోలర్‌తో పూర్తిచేశారు. త్వరలో తుది మెరుగులు దిద్ది పూర్తిచేస్తామని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి, డీఎస్‌డీఓ డాక్టర్ కె.శ్రీధర్‌రావు చెబుతున్నారు. – శ్రీకాకుళం న్యూకాలనీ




కోడిరామ్మూర్తి స్టేడియంలో 400మీటర్ల రన్నింగ్ ట్రాక్ పనులు



ఇసుక లేయర్‌తో ట్రాక్



కసరత్తు చేస్తున్న యువకులు



మట్టి లేయర్‌తో ట్రాక్

నలుగురు నిందితులు అరెస్టు

బరంపురం:

ఇళ్లలో దొంగతనాలు చేసేందుకు సిద్ధమవుతున్న నలుగురు నిందితులను బెంగునియపడ పోలీసులు అరెస్టు చేసిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఐఐసీ అధికారి కౌసిక్ మజ్జి తెలిపిన వివరాల మేరకు.. బెంగునియపడ పోలీసుస్టేషన్ పరిధిలోని సురింగి కాలనీలో అర్ధరాత్రి దుండగులు దోపిడీకి సిద్ధమవుతున్న సమయంలో పెట్రోలింగ్ జరుపుతున్న పోలీసుల కంటపడింది. దీంతో పోలీసులు చాకచక్యంతో దండగులను వెంటాడి అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి కత్తి, 4 సెల్‌ఫోన్లు, 2 హాకీ స్టిక్‌లు, ఒక చాకు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైనవారిలో సరత్ నాయక్, సుదీప్ చంద్ర, సమీర్ రథ, రబి కుమార్ బెహరలు ఉన్నట్లు వెల్లడించారు.



అరెస్టైన నిందితులను చూపిస్తున్న పోలీసులు

ఆంధ్రలో వలస కార్మికుడి మృతి



లొద్దా మాఝి (ఫైల్)

రాయగడ: ఉపాధి కోసం వెళ్లిన వలస కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందిన ఘటన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంది. జిల్లాలోని కాసీపూర్ సమితి శొంకరడ పంచాయతీ బహరొ కొటువా గ్రామానికి చెందిన లొద్దా మాఝి (43) అనే వ్యక్తి ఆరు నెలల క్రితం గ్రామంలోని కొంతమందితో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా కొపర గ్రామంలో ఇటుకల తయారీ కేంద్రంలో పనికి వెళ్లాడు. అయితే కొద్ది రోజులుగా అతనికి ఆరోగ్యం బాగులేకపోవడంతో ఇంటికి తిరిగి వచ్చేందుకు ప్రయత్నించాడు. అయితే ఇటుకల తయారీ కేంద్రం యజమాని అతనిని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. అనంతరం ఆరోగ్యం కాస్త కుదుట పడడంతో శుక్రవారం యథావిధిగా ఇటుకల పనిని పూర్తి చేసుకుని విశ్రాంతి తీసుకునేందుకు క్యాంప్‌కు వచ్చాడు. ఈ క్రమంలో ఆరోజు రాత్రి ఆరోగ్యం మరింత క్షీణించడంతో గుంటూరు ఆస్పత్రికి శనివారం తరలించారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో లొద్దా కుటుంబీకులకు సమాచారం అందించారు. ఆదివారం సాయంత్రం మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. అయితే కాసీపూర్ సమితిలోని ఎంతోమంది ఇలా ఉపాధికి వెళ్లి ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తరుచూ చోటుచేసుకుంటుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



రోదిస్తున్న లొద్దా కుటుంబీకులు

అక్రమ కలప స్వాధీనం

పర్లాకిమిడి: గజపతి జిల్లా అటవీ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఆనంద్, ఏసీఎఫ్ అరుణ్ కుమార్ సాహు ఆదేశాల మేరకు గుసాని సమితి గారబంద ఫారెస్టు పరిధిలోని బుర్జులి గ్రామం వద్ద సిమ్మాద్రి శోబోరో ఇంటిలో అక్రమంగా కలప దాచి ఉంచారన్న సమాచారం మేరకు మహేంద్రగిరి రేంజ్ అటవీ శాఖ అధికారులు, పోలీసులు దాడి చేశారు. సదరు సిమ్మాద్రి శోబోరో ఇంటిలో అక్రమంగా దాచి వుంచిన రూ.లక్షలు విలువ చేసే టేకు దుంగలు స్వాధీనం చేసుకున్నారు. కలప దాచిన సమ్మాద్రి శోబోరో తప్పించుకున్నాడు. దాడుల్లో ఫారెస్టర్ దుర్యోధన జెన్నా, వనరక్షి కె.గిరీష్, పరా ఫారెస్టు సిబ్బంది లక్ష్మీపాయక్, గారబంద పోలీసులు పాల్గొన్నారు.

బరంపురం: గంజాం జిల్లా పులసరా బ్లాక్‌లోని బలిచొక్కో అటవీ ప్రాంతంలో అధికారులు దాడులు నిర్వహించి భారీగా కలప దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు అటవీ అధికారి సచిన్ కుమార్ ప్రధాన్ తెలియజేశారు. అయితే అటవీ అధికారులు ఎవరినీ అరెస్టు చేయకపోవడంపై స్థానికుల్లో పలు అనుమానాలు రేగుతున్నాయి.



బరంపురం: అధికారులు సీజ్ చేసిన కలప దుంగలు



పర్లాకిమిడి: దాడులు నిర్వహించిన పోలీసులు

కాంట్రాక్ట్ డ్రైవర్‌పై దాడి



గాయాలపాలైన డ్రైవర్ దేవరాజు

మందస: మండలంలోని తాళ్లగురంటి పంచాయతీ గొడుగురంటి గ్రామానికి చెందిన దేవరాజుపై ఆదివారం ఉదయం దాడి జరిగింది. ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన నడుస్తున్న బస్సులో డ్రైవర్‌గా పని చేస్తున్న దేవరాజు విధులకు వెళ్తుండగా, కళింగదళ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. బాధితుడు హరిపురం సామాజిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్నాడు. కొందరు పోలీసులు దాడి చేశారని దేవరాజు మందస పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై ఎస్ఐ బి.అనిల్‌కుమార్ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నాటుసారా అక్రమ రవాణాపై తమకు సమాచారం అందిందని, కానిస్టేబుల్ ఎస్.రవికుమార్, సీపీఓ సంతోష్‌కుమార్, కృష్ణారావు, కేశవరావు కళింగదళ్ రిజర్వాయర్ వద్దకు వెళ్లగా.. డ్రైవర్ దేవరాజు గొడుగురంటి నుంచి మోటారు సైకిల్‌పై వస్తూ కనిపించారని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది వాహనం ఆపమని చెప్పగా.. ఆపకుండా వెళ్లిపోయారని, అందుకే గొడవ జరిగిందని వివరించారు. ఆ గొడవలో నలుగురు వ్యక్తులు కర్రతో దాడి చేశారని దేవరాజు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి నివేదిక పంపించామన్నారు. పోలీసులు, దేవరాజుకు మధ్య వాగ్వాదంతో జరిగిన సంఘటనే నని, ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదన్నారు. ఎవరూ రాజకీయ కోణంలో చూడవద్దని కోరారు.

చురుగ్గా అమ్మవారి ఆలయ ప్రహరీ నిర్మాణం

పాతపట్నం: ఉత్తరాంధ్ర ఇలవేల్పు నీలమణి దుర్గ ఆలయంలోని దక్షిణవైపు ప్రహరీ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ నెల 16వ తేదీన ఎమ్మెల్యే రెడ్డి శాంతి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే తన సొంత నిధులు రూ.4లక్షలతో ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఈఓ వాసుదేవరావు తెలిపారు.

పన్ను బకాయి వసూళ్లంటూ మోసం

ఇచ్ఛాపురం: పురపాలక సంఘంలో బకాయి పన్నుల వసూలంటూ కొందరు మోసపూరితంగా ఫోన్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. బత్తుల నాగరాజు అనే లేడీ ఫ్యాషన్ షాప్ వ్యాపారికి ఓ వ్యక్తి ఫోన్ చేసి పన్ను బకాయి రూ.1050 చెల్లించేందుకు ఈ రోజే చివరిదని చెప్పాడు. అతనికి 9391886913 అనే నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. ఆఫీసుకు వచ్చి చెల్లిస్తానని చెప్పగా తాను ఫీల్డ్‌లో ఉన్నానని 9118698476 నంబర్‌కు ఫోన్‌పే చేయాలని సూచించాడు. దీంతో ఆ వ్యాపారి అలాగే చెల్లించాడు.

అప్పటికి మరో పది నిమిషాల తర్వాత అదే నంబర్ నుంచి మళ్లీ ఫోన్ వచ్చింది. మీకు రూ.570 పెనాల్టీ పడిందని, దాన్ని కూడా చెల్లించాలని చెప్పాడు. అయితే వ్యాపారి తాను కార్యాలయానికి వచ్చి డబ్బులు కడతానని చెప్పడంతో ఫోన్ కట్ చేశాడు. ఈ విషయాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ దృష్టికి తీసుకెళ్లగా రాతపూర్వకంగా ఫిర్యాదుచేస్తే పోలీసుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఇలా రెండుకేసులు వచ్చాయని, ఎవరూ ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించవద్దని సూచించారు.

క్లుప్తంగా

పిచ్చికుక్క స్వైరవిహారం



పీహెచ్‌సీలో ఇంజెక్షన్ వేయించుకుంటున్న కుక్కకాటు బాధితుడు

కొమరాడ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న కొత్త కాలనీలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేస్తోంది. వీధుల్లో విచ్చల విడిగా తిరుగుతూ కనిపించిన ప్రతీ ఒక్క రిపైనా దాడికి ఎగబడుతోంది. రెండు రోజుల వ్యవధిలో 20 మందికి పైగా ఆ కుక్క బారిన పడి గాయాలపాలయ్యారు. క్షతగాత్రులంతా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి, చికిత్స తీసుకుంటున్నారు. అధికారులు స్పం దించి, చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

2 నుంచి ఉత్తరాంధ్ర స్థాయి కబడ్డీ పోటీలు

గంట్యాడ: కోటమ్మతల్లి తీర్థ మహోత్సవం పురస్కరించుకుని, ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఉత్త రాంధ్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుల ప్రతినిధి ఎస్.ఈశ్వరరావు ఓ ప్రక టనలో ఆదివారం తెలిపారు. ఉదయం 10 గం టల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9440888369, 9502197944ను సంప్రదిం చాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 10 మందిని ఆది వారం సాయంత్రం అరెస్ట్ చేశామని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు తెలిపారు. గ్రామ శివారులోని మామిడితోటలో జూదం ఆడుతున్నట్లు అం దిన ముందస్తు సమాచారంతోనే ఆకస్మిక దాడులు నిర్వహించి, వారిని పట్టుకున్నా మన్నారు. జూదరుల నుంచి రూ.41 వేలు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసు కున్నామన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

గజపతినగరం రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని.. లోవరాజు(52) అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ దుర్ఘటన మండలంలోని మరుపల్లి గ్రామ సమీపంలో ఆదివారం జరి గింది. అక్కడే ఉన్న ఇటుక బట్టీలో పనిచేస్తున్న లోవరాజు తెల్లవారుజామున బహిర్భూమి కోసమని రోడ్డు దాటుతుండగా ఆయన వైపుగా వచ్చిన ఓ వాహనం ఢీకొట్టింది. దీంతో అతడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. అయితే ఆయన అక్కడే చికిత్స పొందుతూ మరణించి నట్లు గజపతినగరం ఎస్‌ఐ మహేష్ తెలిపారు. మృతుడు లోవరాజుది తూర్పుగోదావరి జిల్లా అని ఆయన ఆధార్ కార్డు ద్వారా తెలిసిందని, ఆయన మరణం విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశామన్నారు.


30 మద్యంసీసాలు స్వాధీనం

బొబ్బిలి: మండలంలోని కారాడ గ్రామంలో ఎస్‌ఈబీ సిబ్బంది ఆదివారం చేపట్టిన ఆకస్మిక దాడుల్లో 30 మద్యంసీసాలను స్వాధీనం చేసు కున్నట్లు ఎస్‌ఈబీ సీఐ బి.వి.మాధవరావు తెలి పారు. ఈ ఘటనకు సంబంధించి, కేసు నమోదు చేసి, ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఈబీ ఎస్‌ఐలు రామారావు, తిరుపతిరావు, మాధవీ దేవి పాల్గొన్నారు.

వైభవంగా ఆదిత్య హృదయ హోమం

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామ తీర్థం దేవస్థానంలో ఆదిత్య హృదయ హోమాన్ని ఆలయ అర్చకులు ఆదివారం అత్యం త వైభవంగా నిర్వహించారు. వేకువజామున స్వామికి ప్రాతఃకాలార్చన, బాలభోగం జరిపిం చిన అనంతరం యాగశాలలో లోక కల్యాణార్థం ఆదిత్య హృదయం, గాయత్రీ రామాయణం, సుదర్శన అష్టకం, సుదర్శన హవనం తదితర కార్యక్రమాలు జరిపించి, స్వామి వెండి మం డపం వద్ద సీతారాముల నిత్య కల్యాణ మహో త్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో అర్చకులు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు, రామగోపాల్ పాల్గొన్నారు.

అమ్మవారికి పంచామృత క్షీరాభిషేకం



అమ్మవారికి పంచామృత క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చీపురుపల్లి: పట్ట ణంలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవా రికి ఆదివారం ప్రత్యేక రోజు కావ డంతో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిశర్మ నేతృత్వంలో పం చామృత క్షీరాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం అమ్మవారి దేవస్థానంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరుకుమార్‌ల ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మాన్ని చేపట్టారు.

స్వచ్ఛతే లక్ష్యం

- రాజాం పట్టణ పారిశుద్ధ్యానికి ప్రభుత్వం పెద్దపీట
- ఐదేళ్లలో రూ.80 కోట్ల వరకు స్వచ్ఛతా కార్యక్రమాలకు నిధుల కేటాయింపు
- రూ.1.80 కోట్లతో కొత్తగా రెండు కాంప్టెక్టర్ వాహనాల కొనుగోలు
- మరో రూ.4 లక్షలతో 40 పుష్‌కార్ట్‌ల కొనుగోలు
- 24 వార్డుల్లో కొత్తగా 60 కాంప్టెక్టర్ బిన్‌ల ఏర్పాటు
- నిత్యం కాంట్రాక్టర్, రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులతో పనులు
- కొత్తగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం సైతం ఏర్పాటు



రాజాం ప్రధాన రహదారి

రాజాం: రాజాం పట్టణం.. అటు పార్వతీపురం మన్యం జిల్లా, ఇటు విజయనగరం జిల్లా, మరో వైపు శ్రీకాకుళం జిల్లాలను కలిపే ప్రధాన పట్టణ కేం ద్రం. నిత్యం వాణిజ్యం జరుగుతుండడం ఇక్కడి ప్రత్యేకత. ప్రతీ గురువారం పెద్దఎత్తున ఇక్కడ వారపు సంత జరుగుతుండడం ఒక విశేషం కాగా, రాజాం మాధవబజార్‌లోని కిరాణా, వస్త్ర వ్యాపారం చాలా ప్రసిద్ధి. జిల్లాలో అత్యంత వేగం గా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల్లో రాజాం మున్సిపాలిటీ ముందువరుసలో ఉంటుంది. 2005లో రాజాం, కొండంపేట, సారధి, కొత్తవలస, పొనుగుటివలస పంచాయతీల కలయికతో నగర పంచాయతీగా ఏర్పడిన రాజాం పట్టణం, అనం తరం 2014–2019 మధ్యకాలంలో ఈ నగరపం చాయతీ జనాభా పెరిగినా అప్పట్లోని టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలకు సరిపడే కార్మికులను నియమించ లేదు. కనీసం వారికి అవసరమైన వస్తుసామగ్రిని కూడా సమకూర్చలేదు. ఓ వైపు విస్తరణ లేని రాజాం రోడ్లు, మరోవైపు చాలీచాలని జీతాలు, సరైన వస్తుసామగ్రి లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మి కులు, ఉండేందుకు ప్రత్యేకంగా గది కూడా లేక శానిటరీ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత ఇవన్నీ మటుమాయమయ్యాయి. అస్తవ్యస్తం గా ఉన్న రాజాం ఒక్కసారిగా గాడిలో పడింది. నగ రపంచాయతీగా ఉన్న రాజాం పట్టణాన్ని గ్రేడ్-3 మున్సిపాలిటీగా మార్చారు. గ్రూప్-1 అధికారు లను నేరుగా మున్సిపల్ కమిషనర్‌లుగా నియమిం చి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిం ది.

14, 15వ ఆర్థికసంఘం నిధులతో..

2019 నుంచి ఇప్పటివరకు రాజాం మున్సిపాలిటీ పరిధిలో రూ.80 కోట్ల మేర నిధుల ఖర్చు జరిగిం ది. 14, 15వ ఆర్థికసంఘం నిధులతో పాటు పట్టణ అభివృద్ధికి అవసరమైన అన్నిరకాల వసతులు సమ కూర్చేందుకు, పట్టణాన్ని అందంగా మార్చేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. అధికా రంలోకి వచ్చిన వెంటనే శ్రీకాకుళం రోడ్డులోని హోండా షోరూం నుంచి బొబ్బిలి రోడ్డులోని అమ్మవారి గుడి వరకు రహదారిని రూ.20 కోట్లు నిధులతో విస్తరించింది. మరో రూ.10 కోట్లతో రెం డో విడత రోడ్డు విస్తరణ చేస్తోంది. మున్సిపాలిటీ పరిధిలో జనాభా 50 వేలకు చేరువ కావడంతో గతంలోని 20 వార్డులను 24 వార్డులుగా విస్తరిం చింది. అవసరమైన పారిశుద్ధ్య కార్మికులను నియ మించింది. ఇప్పుడు రాజాం మున్సిపాలిటీలో ఏడుగురు రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు 60 మంది కాంట్రాక్ట్ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. ప్రతీ వార్డుకు ముగ్గురు కార్మికులను ఇన్‌చార్జ్‌లుగా నియమించి, వీరికి రూ.10 వేలు విలువైన 40 పుష్ కార్టులు అందించింది. ఇందులో కొత్తవి కొన్ని కాగా, మరికొన్నింటికి మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. చెత్తను ఏరివేసే సమయంలో కార్మికులు ఇబ్బందులు పడ కుండా ఉండేందుకు ఐరన్ చిక్కులు, గడ్డపారలు, బ్లౌజ్‌లు అందజేశారు. రూ.45 వేల విలువైన ఐరన్ కాంప్టెక్టర్ బిన్‌లను 11 కొనుగోలు చేశారు. ఇవి కాకుండా మరో 49 కాంప్టెక్టర్ బిన్‌లకు మరమ్మ



ప్రభుత్వం గ్రేడ్-3 మున్సిపాలిటీగా మార్చిన రాజాం కార్యాలయం



పుష్‌కార్ట్‌లతో చెత్తను తరలిస్తున్న కార్మికులు



చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద ఒక పద్ధతిలో చెత్త నిల్వ

తులు చేసి, పట్టణవాసులకు అందుబాటులో ఉం చారు. రెండు ట్రాక్టర్లు, ఒక ట్రిప్పర్ చెత్తను తరలిం చేందుకు వినియోగిస్తుండగా, మరో రెండు కాంప్టె క్టర్ లారీలను కొనుగోలు చేసి, రూ.1.80 కోట్ల మేర నిధులు వెచ్చించారు. ప్రధాన వీధుల్లో మురుగుకా లువల్లో చెత్తను తొలగించేందుకు మినీ జేసీబీ కొనుగోలు చేసి మరీ కార్మికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతీ ఏడాది రూ.6 లక్షలు విలువైన కిట్లను కార్మికులకు అందిస్తున్నారు. గతం లో వీటి పంపిణీ ఉండేది కాదు. ఇవే కాకుండా ప్రతీ వార్డులో ప్రతి నెలా బ్లీచింగ్ చల్లి, క్లోరినేషన్ చేయిస్తున్నారు. మున్సిపల్ శాఖ నిధులతో పాటు వుడా నిధులు వెచ్చించి, రాజాంలో ఓ ఓపెన్ జిమ్‌ను వైఎస్సార్ పార్క్ వద్ద ఏర్పాటు చేశారు. ఎర్రవాని చెరువును రూ.1.08 లక్షలతో పార్కుగా మార్చారు. ప్రతీ వార్డులో సీసీ రోడ్లు, మురుగుకా లువల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు మురుగు నీటిని పట్టణ శివారు ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ప్రధాన రహదారి నీరు పట్టణంలోకి రాకుండా అండర్ డ్రైనేజీని ఏర్పాటు చేసి, ఫుట్‌పాత్ ఏర్పాటు చేశారు. ఇంత పెద్దఎత్తున



పట్టణ వాసుల కోసం ఏర్పాటు చేసిన శానిటరీ కార్యాలయం



జాతరల సమయంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

పారిశుద్ధ్య కార్యక్రమాలు పాలకమండలి లేని రాజాం మున్సిపాలిటీలో జరుగుతుండడంతో పట్టణ వాసులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజలకు శానిటరీ అధికారులు అందుబా టులో ఉండేలా ఆర్‌టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రజా శానిటరీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించి, 24 గంటలూ సేవలందించేలా చర్యలు చేపట్టారు.

వేతనాలు పెంచిన ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కారి ్మకుల వేతనాలను పెంచింది. రాజాం మున్సిపాలిటీ పరిధిలో 60 మంది కార్మికులు ఉండగా, వీరికి గతంలో రూ.15 వేలు నెలకు ఇచ్చేవారు. ఈ వేత నాన్ని నెలకు రూ.22 వేలకు ఈ ప్రభుత్వం పెంచిం ది. దీంతో పారిశుద్ధ్య కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పట్టణంలోని చెత్తను గార్రాజుచీపురుపల్లి సమీపంలోని డంపింగ్ యార్డుకు తరలించి, అక్కడ ఘన, ద్రవ వ్యర్థాలను వేరుచేసి, ఎరువులు తయారు చేస్తున్నారు. విజయ వాడకు చెందిన ఎకోపై సంస్థ ఈ ఎరువును ఏడా దికి రూ.20 వేలు చెల్లించి తరలిస్తోంది.

పట్టణం పరిశుభ్రంగా ఉంది..



రాజాం పట్టణం చాలా పరిశుభ్రంగా ఉంది. శానిటరీ ఇన్‌స్పెక్షన్ సమయంతో పాటు ఆర్‌జేడీ స్థాయిలో సమావేశాలు జరిగిన ప్పుడు రాజాం పట్ట ణాన్ని ఉదాహరణగా చూపిస్తారు. రాజాం పట్టణం స్వచ్ఛ రాజాం..గా చూపించేందుకు మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు ఎం తో కృషి చేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధిత రాజాం..గా కూడా ఈ ప్రాంతానికి అవార్డు వచ్చింది. పారి శుద్ధ్య కార్మికులకు కూడా పెద్దఎత్తున అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తున్నాం. పట్టణవాసులు కూడా అవగాహనతో ఉండి, తమ వార్డులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నారు.

–చేగొండి ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఇన్‌స్పెక్టర్, రాజాం మున్సిపాలిటీ, రాజాం.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



విజయనగరం: పార్టీలో చేరిన వారితో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, ఎంపీ బెల్లాన



పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్న రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్, పార్టీ పరిశీలకులు సూర్యనారాయణరాజు

విజయనగరం: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనకు, స్థానికంగా ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు వైఎస్సార్ సీపీలో చేరుతు న్నారని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మండ లంలోని జమ్ము నారాయణపురంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 60 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో ఆదివారం చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌లు కలిసి పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు కూర్మారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోల గట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఈ ఐదేళ్లలో జరిగిందన్నారు. గ్రామాలు ప్రగతి బాట వైపు పయ నిస్తున్నాయన్నారు. సీఎం జగనన్న గ్రామ సచివా లయ, వలంటీర్ వ్యవస్థలు ప్రవేశపెట్టి, గ్రా మస్వరా జ్య పాలనకు తెరతీశారన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించార న్నారు. టీడీపీ కూటమి మాయలో పడొద్దని, రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నడిపేన శ్రీనివాసరావు, కెల్ల త్రినా థరావు, సువ్వాడ శ్రీను, పెనుమత్స రమణరాజు, అప్పలరాజు, పొంద్రంకి అప్పలనాయుడు, ఆబోతుల సూరిబాబు, సీపాన వెంకటరావు, పాపునా యుడు, గడదేసి ఎల్లం, గండబోయిన ఆదిబాబు తది తరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు వేసి, ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కడుబండి


రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని మారుతీనగర్‌కు చెందిన 50 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో ఆదివారం చేరారు. పార్టీలో చేరిన వారిలో పాలవలస రాంబాబు, ఉత్తరావిల్లి విష్ణునాయుడు, అమరనాథ్, రామారావు, అనీల్, రమేష్, రౌతు లెని న్‌బాబు, చంటి, పారిశర్ల సాయి, వంజరాపు లోకేష్, రమేష్, శాసపు కాంతారావు, ఎంపీ రావు, నాగరా జు, బలివాడ ఆదినారాయణ, దుర్గారావు, కోటి బాబు, వెంకటరావు, ముకుందనాయుడు, గౌతమ్, సతీష్, యుగంధర్, చిన్నంనాయుడు, శ్రీను, కిరణ్, అప్పలనాయుడు, శ్రీనివాస, నారాయణరావు, ప్రసాద్, వైకుంఠం, శంకరరావు, మురళీకృష్ణ, ముళ్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. వీరందరికీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌తో పాటు పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పార్టీ కండువా వేసి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సం దర్భంగా పార్టీలో చేరిన వారంతా మాట్లాడుతూ గతంలో తామంతా టీడీపీకి మద్దతుగా 2019 ఎన్ని కల్లో కష్టపడి పనిచేశామని, ఎన్నికల అనంతరం తమను ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు. తమకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచిం దని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా, తమలోని అర్హత కలిగిన కుటుంబాలకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విజన్ ఉన్న నాయకుడని, ఎంతో సుభిక్షంగా రాష్ట్ర పాలన చేస్తు న్నారన్నారు. పేదలంతా ఈ ప్రభుత్వం హయాంలో బాగా లబ్ధి పొందారన్నారు. పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాస రావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, యూత్ అధ్యక్షుడు వంజరాపు విజయ్‌కుమార్, పార్టీ నేతలు కెంబూరి నారాయణరావు, గోకవలస బాబూరావు, సాదెం శ్రీరామమూర్తి, రేగిడి యూత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, గోకవలస చిన్నంనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, జిందాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 300 కుటుంబాలు..

కొత్తవలస: మండలంలోని మంగళపాలెం గ్రామా నికి చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన మూడు వందల కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో ఆదివారం చేరారు. పార్టీలో చేరిన ఐతంశెట్టి అప్పలి, దళాయి అప్పన్న, రమణ, సంతోష్, నైనపు భోగేష్, ఎర్రా అప్పన్న, శిమ్మ కనకరాజు, దొడ్డి అప్పారావు తదితర కుటుంబాల వారికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం కల్పించడం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, ఎంపీపీ ఎస్.గోపెమ్మ, జెడ్పీటీసీ ఎస్.శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మంగళపాలెం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు ఐతంశెట్టి శ్రీనివాసరావు, కోరుబిల్లి స్వామినా యుడు, ఐతంశెట్టి అనీల్‌కుమార్, సర్పంచ్ ఐతం శెట్టి దుర్గ, ఎంపీటీసీ ఐతంశెట్టి నాగమణి తదిత రులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పొందేందుకు చివరి అవకాశం

- 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా అర్హులే
- ఈ నెల 14లోగా దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం అర్బన్: ప్రస్తుతం దేశమంతా ఎన్నికల సీజన్. పార్లమెంటుతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడి నామినేషన్ల పర్వం ప్రారంభం అవుతుంది. మనల్ని పరి పాలించే పాలకులను ఎన్నుకొనే సువర్ణావకాశం ఇది. ఈ మహాకృతువులో మనం కూడా భాగస్వా ములు కావాలంటే కేవలం ఓటు హక్కును కలిగి ఉంటే చాలు. అత్యంత విలువైన, అమూల్యమైన ఓటు హక్కును పొందడానికి ఇప్పటికీ అవకా శాన్ని కల్పిస్తోంది ఎన్నికల కమిషన్.

ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా అర్హులే..

దేశంలో 18 సంవత్సరాలు దాటిన భారత పౌరు లందరికీ ఓటు హక్కు కల్పిస్తోంది. దీనికి దరఖాస్తు సమర్పించడం ఒక్కటే పౌరులు చేయాల్సిన పని. ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు పొందే అవకాశాన్ని కల్పించారు. వీరంతా ఏప్రిల్ 14వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోగలిగితే త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభిస్తుంది. ఆ తరువాత దరఖాస్తు చేసినా ఈ ఎన్నికలో ఓటు వేసే అవకాశం మాత్రం ఉండదు. కొత్త ఓటు కోసం లేదా చిరు నామా మార్పుకోసం ఏప్రిల్ 14వ తేదీ లోపల వచ్చే దరఖాస్తులను మాత్రమే పరిశీలించడం జరుగుతుంది. వాటిని పది రోజుల్లోగా పరిశీలిం చి అర్హత ఉంటే ఓటర్ల జాబితాలో చేరుస్తారు. వీరికి మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవ కాశం లభిస్తుంది.

ఎలా దరఖాస్తు చేయాలి..?

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చేసిం ది. అందువల్ల ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారానే కొత్తగా ఓటు నమోదు, చిరునామా మార్పునకు అవకాశం ఉంది. 19 ఏళ్లు నిండిన వారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, 'వీఓటీఈఆర్ఎస్.ఈసీ ఐ.జీఓవీ.ఇన్', సీఈఓఏఎన్‌డీహెచ్ఆర్ఏ.ఎన్ఐ సీ.ఐఎన్, వెబ్‌సైట్‌ల ద్వారా ఫారమ్ 6లో దరఖాస్తు చేయాలి. అలాగే చిరునామా, ఓటు బదిలీ మార్పు కోసం ఫారం 8 ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. వచ్చిన దరఖాస్తులను పది రోజుల్లో పరిశీలన పూర్తి చేసి, నిర్ణయం తీసుకుంటారు. కొత్తగా ఓటు హక్కు పొంది నవారి పేర్లను అనుబంధ జాబితా ద్వారా, అలాగే చనిపోయిన వారు, ఆబ్సెంట్, బదిలీ ఓటర్ల వివరాలను ఏఎస్‌డీ జాబితాలో నమోదు చేసి, ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికా రులకు అందజేస్తారు. ఇప్పటికే ఓటు కోసం దరఖాస్తు చేసి, ఓటు హక్కు పొందిన వారికి ఇప్పటికే ఓటరు గుర్తింపు కార్డులను పంపిం చడం జరిగింది. మొదటి విడత 81,633, రెండో విడత 6,476 ఎపిక్ కార్డులను వారి చిరునా మాకు పంపించారు.

ఇదే చివరి అవకాశం



కొత్తగా ఓటు హక్కు పొందడానికి అర్హత ఉన్న వారంతా ఏప్రిల్ 14వ తేదీలోగా ఓటు కోసం దరఖాస్తు చేసు కోవాలి. వాటిని పరిశీలించి 10 రోజుల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వీరికి మాత్రమే వచ్చే ఎన్నికల్లో కొత్తగా ఓటు వేసే అవకాశం లభిస్తుంది. ఓటు వజ్రాయుధం లాంటిది. అర్హత ఉన్న వారంతా ఓటు హక్కు పొందడమే కాకుం డా ఎన్నికల్లో కచ్చితంగా తను ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– కలెక్టర్ నాగలక్ష్మి

అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్‌కు సన్మానం



దుర్గారావును సన్మానిస్తున్న కొప్పరవలస గ్రామస్తులు

వంగర: భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ టొంపాకి దుర్గారావును ఆయన స్వగ్రామం వంగర మండలంలోని కొప్పరవలసలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులంతా ఘనంగా సన్మానిం చారు. ఇటీవల ఆయన నివాసానికి చేరుకోవ డంతో గ్రామంలోని ఉద్యోగులంతా ఆయన ఇంటి వద్దకు ఆదివారం వెళ్లి, ఆయనను దుశ్శా లువాలతో సత్కరించారు. మారుమూల ప్రాం తానికి చెందిన దుర్గారావు చిన్నతనం నుంచి కఠోర సాధన చేసి, ఇటు క్రికెట్‌లో, అటు చదువులోనూ అందరి మన్ననలు పొందేలా గుర్తింపు సాధించారన్నారు. తమ గ్రామానికి చెందిన యువకుడు దేశం తరఫున సేవలందిం చడం ఎంతో ఆనందంగా ఉందని వారు ప్రశం సించారు. కార్యక్రమంలో సాదెం ఉమా మహే శ్వరరావు, పట్నాన కృష్ణ, గొర్లె ఠాగూర్, తూముల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర వాహనాల డ్రైవర్లకు శిక్షణ



సూచనలిస్తున్న జిల్లా ఫ్లీట్ మేనేజర్ రామకృష్ణ

పార్వతీపురంటౌన్: ఎన్‌జీవో హోమ్‌లో అత్యవసర వాహనాల(102, 104, 108) డ్రైవర్లకు ఆదివారం శిక్ష ణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతు లను జిల్లా ఫ్లీట్ మేనేజర్ రామకృష్ణ పరిశీలించి, కాసేపు వారితో మాట్లాడారు.

అత్యవసర వైద్యసేవల కోసం మనల్ని ఆశ్రయించే ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు చూసుకోవాలని, ఏదైనా మేజర్ ప్రాబ్లమ్(సమస్య) ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రికార్డుల నిర్వహణ, వాహనాల ఫిట్‌నెస్‌పై ఆరాతీశారు. ఆస్పత్రిని ఆశ్ర యించే రోగులను సకాలంలో ఆస్పత్రికి తీసుకువెళ్లి, తక్షణ వైద్యసేవలు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో 108, 104 జిల్లా మేనేజర్లు మన్మథనా యుడు, దుర్గాప్రసాద్, ఆపరేషన్ ఎక్జిక్యూటివ్‌లు విజ యకుమార్, రాజశేఖర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.